విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

గ్రామానికి అంగన్వాడీ కార్యకర్తలు వెన్నెముక : సర్పంచ్,సీడీపీఓ

విశాలాంధ్ర - వలేటివారిపాలెం: అంగన్వాడీ కార్యకర్తలు గ్రామానికి వెన్నెముక లాంటి వారని పోలినేనిచెరువు సర్పంచ్ యాళ్ల సుబ్బరాజ్యం,సీడీపీఓ శర్మిష్ఠ అన్నారు.కందుకూరు ప్రాజెక్టు పరిధిలోని వలేటివారిపాలెం సెక్టార్-2లోని గరుకుపాలెం అంగన్వాడీ కేంద్రం నందు బుధవారం సీడీపీఓ శర్మిష్ఠ అధ్యక్షతన అంగన్వాడీ సూపర్వైజర్ సునీత ఆధ్వర్యంలో పోషణ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక సర్పంచ్ యాళ్ల సుబ్బరాజ్యం హాజరైనారు ఈ సందర్భంగా సర్పంచ్ యాళ్ల సుబ్బరాజ్యం, సీడీపీఓ శర్మిష్ఠ మాట్లాడుతూ రైతులు దేశానికి ఏవిధంగా వెన్నెముక లాంటి వారో గ్రామానికి కూడా అంగన్వాడీ కార్యకర్తలు వెన్నెముక లాంటి వారన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత,అంగన్వాడీ కార్యకర్త అమరజ్యోతి,ఆయా దుద్దు అంకమ్మ,ఏఎన్ ఎం,ఆశా కార్యకర్త,వివిధ గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు, బాలిం తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలిక భవ్యశ్రీని చంపిన కిరాతకు అరెస్ట్‌చేయాలి: బీజేపీ

విశాలాంధ్ర - మనుబోలు : చిత్తూరు జిల్లా, పెనుగోడు మండలం, వేణుగోపాలుపురం కు చెందిన టువంటి బీసీ వడ్డెర మైనర్ బాలికను కొందరు వ్యక్తులుకిరాతకంగాహత్యాచరం చేసి, అతికి రాతంగా హత్య చేసి, విశిక్షారహితంగా ఆమె తలవెంట్రుకలుమరియుకనుబొమ్మలు తీసి గుర్తుపట్ట నటువంటి స్థితిలోకి మార్చి ఆమెను బావిలో పడవేసిన కామాం ధులను వెంటనే అరెస్ట్ చేసి విచారిం చాలని జిల్లా బిజెపి నేత బోలా శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం వీడియో తో మాట్లాడుతూ నిందితులను ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని కుల, మత, వర్గాలకు అతీతంగా ప్రతి పేరెంట్స్ తన బిడ్డకు జరిగిన అన్యాయంలా భావించ వలసిన హృదయ విదారక సంఘటన ఇది.ప్రతి తల్లి తండ్రి కూడా తన బిడ్డ నడవడికను గమనిస్తూ సంస్కారంతో, తోటి మనుషులు ను ప్రేమించే గుణం కలిగి ఉండేలా పెంచాలని, శాడిజం, అహం కారాలతో తన బిడ్డలను పెంచకూడదని ప్రతి తల్లి తండ్రి తెలుసు కోవలసిన పరిస్థితిని భవ్య శ్రీ సంఘటన తెలియచేస్తుంది.భవ్యశ్రీ ఆత్మకి శాంతికలగాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ఆ దేవుడు మనో ధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను.

రైతులకు శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర -మనుబోలు : మండల కేంద్రమైన మనుబోలు రైతు భరోసా కేంద్రం (వన్) లో రైతులకు శిక్షణ కార్యక్రమం జిల్లా వనరుల కేంద్ర ఏడిఏ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ మారుతి దేవి మాట్లాడుతూ వరి తెగుళు వరి సాగు పంటలు ఎలా సాగు చేయాలి ఏ మోతాదులో ఎరువులను వాడాలి అనే విషయంపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఏవో గీత మాట్లాడుతూ ప్రతి రైతు వరి సాగుకు అవలంబించాల్సిన పద్ధతులను పాటించాలని సూచించారు. పంటకు అధిక దిగుబడి రావాలంటే వాడాల్సిన పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో సైంటిస్ట్ తేజస్విని ,ఏవో జహీర్ భాషా, కళారాణి, తదితరులు పాల్గొన్నారు.

పిఎల్ఆర్ బ్రదర్స్ స్టోన్ క్రషర్ ప్రజాభిప్రాయ సేకరణ: డిఆర్ఓ

విశాలాంధ్ర - రాపూరు: రాపూరు మండలంలోని బొజ్జనపల్లి సచివాలయ పరిధిలోని పులి గిల పాడు గ్రామం సమీపంలో గల,పిఎల్ఆర్ బ్రదర్స్ స్టోన్ఆ క్రషర్ నందు, ప్రజాభిప్రాయ సేకరణన కార్యక్రమాన్ని డిర్ఓ వెంకట నారాయణమ్మ ఆధ్వర్యంలో నిర్వ హించారు.ఈ స మావేశంలో మైనింగ్, పర్యావర ణ,రెవిన్యూ అధికారులు పాల్గొని ప్రజల నుంచి సమస్యలను స్వీకరించారు.ఈ కార్యక్రమములో పర్యావరణ అధికారి చంద్రశేఖర్, ఎమ్మార్వో ప్రసాద్, విఆర్ఓ విజయమ్మ, పులిగిల పాడు,రావిగుంటపల్లి గ్రామస్తు లు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా తహసీల్దార్‌కు వినతిపత్రం

విశాలాంధ్ర - వలేటివారిపాలెం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ను నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ అచ్చం నాయుడు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు లిఎమ్మెస్ రాజు ఆదేశాలతో కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సూచనల మేరకు బుధవారం వలేటివారిపాలెం మండలం ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో వలేటివారిపాలెం మండలం తహసిల్దార్‌కి వినతి పత్రం ఇచ్చి నిరసన తెలి యజేశారు ఈ కార్యక్రమంలో మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు సాదుచెన్నకేశవులు, వలేటి వారి పాలెం గ్రామసర్పంచ్ సాదు శ్రీలత, మండల తెలుగు యువత అధ్యక్షుడు బద్దిపూడి శిఖామణి, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు జడ రవీంద్ర, ప్రేముల నాగభూషణం, ఎండ్లూరి అంజయ్య, చిన అంజయ్య, సాదు హనుమంతరావు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

అసైన్మెంట్ చట్టానికి తూట్లుపొడిచిన వైకాపాప్రభుత్వం

: దళిత సంఘర్షణ సమితి

విశాలాంధ్ర - బిట్రగుంట: వైకాపాప్రభుత్వంవచ్చినప్పటి నుంచిదళితగిరిజనసంక్షేమ పథకాలతో పాటు చట్టాలను కూడా రద్దుచేసుకుంటూపోతున్నారని దళితసంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులుఎస్ మల్లిపేర్కొన్నారు. మండల కేంద్రమయినబోగోలు తాసిల్దార్ కార్యాలయంవద్ద బుధవా రంధర్నా నిర్వ హించివినతి పత్రాన్ని తాసిల్దార్ హేమంత్ కుమార్ కుఅందజేశారు. ఈ సందర్భంగా మల్లిమాట్లా డుతూ ఇటీవలఅసెంబ్లీలోదళిత గిరిజనులకుసంబంధించిన అసైన్మెంట్ చట్టం 1/ 77 ద్వారా అప్పటిఇందిరాగాంధీప్రవేశ పెట్టినబడుగువర్గాల భూములకురక్షణ కల్పించడమే కాకుండా అవి అమ్మినకొన్నా చెల్లవనిచట్టంపటిష్టంచేశారని పేర్కొన్నారు ఇప్పుడు జగనన్న ప్రభు త్వంఅసైన్మెంట్ చట్టాన్ని 75శాతం నిర్వీర్యంచేశారన్నారు సాగులొవున్నభూములుపై 20 సంవ త్సరాలు అనుభవం ఉంటే ఆ భూమిపైవారికిసర్వహక్కులు ఉంటాయన్నారు ఇంటిస్థలం ఎవరైనా కొనుగో లుచేస్తే 10సం వత్సరాలతరువాతవారికిసర్వహక్కులువస్థాయన్నారుదళిత గిరిజనులను ఆర్థి కంగా అణిచి వేయడమేలక్ష్యంగావైకాపావారు పెట్టుకున్నారని తెలియజేశారు ఇప్పటివరకు పట్టించు కోకపోవడం వల్ల ఆభూములన్నితనకులంవారికి పోతున్నాయనితెలియజేశారు భూమిపై దళితులక గిరిజనులకు హక్కులేకుండాచేయడమ్ దారుణమైన విషయమని అసైన్మెంట్ చట్టాన్ని యధా ప్రకారం ఉంచా లని ఇంకా పదున్నైన చట్టాన్ని తెచ్చి దళిత భూములకు రక్షణ కల్పించాలని కోరారు.ఈకార్యక్రమంలోజరుగుమల్లివిజయరత్నం,దుగ్గిరాలరవి,దుగ్గిరాలచంద్రబాబు,వెంకటేశ్వర్లు, వెంకయ్య, మోహన్‌రావు, ఆత్మకూరి తేజ, ఆనందం, శ్రీనివాసులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ హెూదా

విశాలాంధ్ర - బిట్రగుంట: బోగోలు మండలం కడనూతుల గ్రామములోగలరామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకుయు జి సి న్యూఢిల్లీ వారిచే అటానమస్ హెూదా లభించినట్లుకళాశాలచైర్మన్ మరియు కరస్పాండెంట్ శ్రీరామిరెడ్డిప్రతాప్ కుమాం రెడ్డితెలిపారు. బుధవారం కళాశాలలో ఏర్పాటుచేసినవిలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూరామిరెడ్డి సుబ్బరామిరెడ్డిఇంజనీరింగ్ కళాశాలకుఈసంవత్సరంమార్చిలో యుజిసి నాక్ వారిచే ఏ గ్రేడ్ ఉత్తమగుర్తింపుపొందినట్లువారు తెలిపారు. ఇదేసంవత్సరంఈనెల సెప్టెంబర్ మాసంలోనే 10 సంవత్సరాలవరకుఅటానమస్ హెూదా లభించడంతోవిద్యా ప్రమాణాలుమెరుగుదలకు అవకాశంఉంటుందన్నారు. అటానమస్ హెూ దాతో సొంత పాఠ్య ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు, పరీక్షలు నిర్వహించుకోవడం, డిగ్రీలు ప్రధానం చేయడంతో సహా మరింత మెరుగైన విద్యా బోధనకు, నూతన కృషితోపాటు తమ వ్యవహారాలను నిర్వహించుకునే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ హెూదాతో బహుళ జాతి కంపెనీలు విస్తృతంగా క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించి విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని వారు ఈ సమావేశంలో తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరంలో అనగా 20 23 - 2024 ఇంజనీరింగ్‌లో చేరే విద్యార్థిని విద్యార్థులకు ఈ అటాన్మస్ హెూదా వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె రాజా రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి, పరిపాలనఅధికారి శ్రీఆర్విం మ ణారెడ్డి అన్నివిభాగా లఅధిపతులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు పేకాటరాయుళ్ల అరెస్టు 10850 రూపాయలు నగదు స్వాధీనం

విశాలాంధ్ర- లింగసముద్రం: మండల పరిధిలోని వెంగళపురం గ్రామ సమీపంలో గల పొలాల్లో పేకాట శిబిరంపై పక్కా సమా చారంతో ఎస్సై బాజీ బాబు సిబ్బందితో బుధవారం దాడులు నిర్వ హించారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తు లను అదుపులోకి తీసుకొని వారి నుండి 10850 రూపాయలు నగదు 50 పేకాట కార్డులను ఎస్ఐ స్వాధీన పరుచుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం విలేకరులత ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో పేకాట జూదం కోడి పందాలు ఎవరు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

అర్జీదారులకు క్షేత్రస్థాయిలో

సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయం :కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: అర్జీదారులు సంతృప్తి చెందేలా క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ పేర్కొన్నారు. పొదలకూరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కలెక్టర్ హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి అందిన అర్జీలను సంభందిత అధికారులకు ఇచ్చి నిర్ణీతకాలవ్యవధిలో పరిష్క రించాలని ఆదేశాలిచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 9 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రారంభించిందని, అందులో భాగంగానే గ్రామస్థాయిలో ప్రజల సమస్యలు పరిష్కరిం చాలనే లక్ష్యంతో మండల కేంద్రాల్లో ముందుగానే షెడ్యూలు ప్రకటించి ప్రతి బుధవారం, శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా కేంద్రానికి రాలేని గ్రామాల ప్రజల సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించడం, సంతృప్తికర స్థాయిలో పరిష్కరించేందుకు మండల కేంద్రాల్లో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమస్యను పరిష్కరించిన తర్వాత ముఖ్యమంత్రి కార్యాలయం వారు కూడా అర్జీదారునికి ఫోన్ చేసి సమస్య పరిష్కారం పట్ల అర్జీదారుడు సంతృప్తి చెందాడోలేదోతెలుసుకుంటున్నారని చెప్పారు. పొదలకూరు లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచిస్పందనవచ్చిందన్నారు. చేనేత కార్మికులు ఒక క్లస్టర్ ఏర్పాటు చేయాలని కోరారని, 8 స్మశానాలను అభివృద్ధి చేయాలని సామాజిక సమస్యలు ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. రెవెన్యూ , సర్వే,వార సత్వం భూముల మ్యూటేషన్లు, పొలాలకు దారి సమస్యలు మొదలైన రెవెన్యూ, పంచాయతీ రాజ్ సమస్యలపై 60 అర్జీలను ప్రజలు అందజేశారని, నిర్ణీత గడువులోగా ఈ అర్జీలను పరిష్కరించేం దుకు చర్యలు చేపడతా మన్నారు. ఇప్పటి వరకు 5 మండలాల్లో జగనన్నకు చెబుదాం జరిగిందనీ,29 వ తేదీ కావలి మండలం లో జరుగుతుందని, వచ్చే నెలలో మరో 8 మండలాల్లో షెడ్యూ ల్ ప్రకారం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో బి.చిరంజీవి, డిపిఓ సుస్మితా రెడ్డి, ఆర్డీవో మలోల, డిఆర్డిఎ, డ్వామా, హౌసింగ్ పీడీలు సాంబశివారెడ్డి, నుడా వి సి బాపిరెడ్డి, వెంకట్రావు, నాగ రాజు, సర్వే రికార్డుల ఏడి హనుమాన్ ప్రసాద్, ఐసిడిఎస్ పిడి హేనా సుజన్, డిఇఓ గంగాభవాని, సిపిఓ ఏఎస్ రాజు, పలువురు జిల్లా అధికారులు, స్థానిక తాసిల్దార్ వీర వసంత కుమార్,ఎంపిడిఓ, మండల అధికారులు పాల్గొన్నారు.

దశదినకర్మకు హాజరైన టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : కందుకూరు మండలం నరిశెట్టివారిపాలెం గ్రామంలో ముప్పాళ్ళ రాగయ్య దశదినకర్మ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కందు కూరు నియోజ కవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వ రరావు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కామని రాఘవరావు గ్రామ సర్పంచ్ ముప్పాళ్ళ శ్రీనివాసులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నాదెళ్ల వెంకటరమణయ్య, నియోజ కవర్గం తెలుగు రైతు అధ్యక్షుడు నాదెళ్ల వెంకటసుబ్బారావు, కొత్తపల్లి లక్ష్మీనారా యణ, గొట్టిపాటిరమేష్,కామని నాగేశ్వర రావు,ఇతరనాయకులు పాల్గొన్నారు.

బాలింతలకు గర్భవతులకు అవగాహన: సిడిపిఓ

విశాలాంధ్ర - రాపూరు: రాపూరు మండలంలోని వెపినాపి సెక్టార్ లోని నెల్లెపల్లిలో అంగన్వాడి కేంద్రంలో రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికా రిణి సునంద ప్ర త్యక్ష పర్యవేక్షణలో అంగన్వాడి సూపర్ వైజర్ లు, గోనుపల్లి సెక్టర్ సూపర్ వైజర్ రాజ్యలక్ష్మీ, వెపినాపి సెక్టార్ సూపర్ వైజర్ సౌజన్య అద్వార్యాన తల్లలకు గర్భవతులకు,బాలింతలకు పౌ ష్టికా హారంపై అవగాహన కల్పంచడం జరిగింది. ప్రసవం తర్వా త తల్లీ లు అరగంట లోపు పిల్ల లకు ముర్రుపాలు పట్టించాల ని,తద్వారా బిడ్డ కు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. గర్భవతులకు, బాలిం తలు, పిల్లలు పోషకాహార లోపానికి గురి కాకూడదని చిరుధాన్యాలలో ఎన్నో పోషక విలువలు ఉంటాయని సలహాలు,సూచనలు చే శారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భవతులకు అందించే పౌష్టి కాహారాన్ని విని యోగించుకో వాలని,ఆకు కూరలు, చిరుధాన్యా లు ఆహారంలో తీసుకో వాలని అన్నారు. అనంతరం బాలింతల కు పిల్లల ఆరోగ్యం పై తగు సూ చనలు చేశారు. తదుపరి ప్రోటీన్ పౌడరు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్ర మంలో, మహిళాపోలీస్అనిత,తల్లులు, గర్భవతు లుమరియు బాలింతలు పాల్గొన్నారు.

రేపు మాలకొండ హుండీ లెక్కింపు

--- ఈ.ఓ.శ్రీనివాసరావు ---

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని ప్రముఖపుణ్యక్షేత్రం అయిన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శుక్రవారం హుండీలు లెక్కింపు నిర్వహించడం జరుగుతుందని ఆలయకార్యనిర్వాహణాధికారి కె.బి.శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతప్రభుత్వం వారు 2000రూపాయల నోట్లు చెల్లుబాటుకు సెప్టెం బర్ -30వ తేదీ వరకు మాత్రమే గడువు ఇచ్చినందున మాల్యాద్రి లక్ష్మీన రసింహస్వామి దేవస్థానం మాలకొండలో ప్రస్తుతానికి 6వారాలకు సంబందించిన 20 హుండీలు నిండినందున శుక్రవారం (29-09-2023)మాలకొండ కొండ పైన దేవాలయం కళ్యాణమండపం నందు ఉదయం 9.00గంటలకు హుండీలు తెరిసి లెక్కించడం జరుగుతుందని ఆలయకార్యనిర్వాహ ణాధికారి కె.బి.శ్రీనివాసరావు తెలియజేశారు.

ఎస్ఐ మాల్యాద్రిని కలిసిన ఏపి ఎంఆర్పిఎస్ నాయకులు



విశాలాంధ్ర- రాపూరు: రాపూరు లోని పోలీస్టేషన్‌లో సబ్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాద్యాతలు చెపట్టి నమాల్యాద్రిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసిన ఏపి ఎంఆర్పిఎస్ జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ మరియు వేంక టగిరి నియేజ ఇంచార్జి కొండాపురం వేంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి కదిరివేంకటేశ్వర్లు,రాపూరు మండల కన్వీనర్ ఏసిపోగు చిట్టిబాబు,ఎస్ ఐ మాల్యాద్రికి శాలువాతో సత్కరించి, స్వీట్‌లు అందించారు. గ్రామ ములో జరిగే కొన్ని సమస్యలన్నాయని, పరిష్కరించాలని కోరినాడు. వీరితో పాటు యువజనవిభాగం నాయకు లు శేషం సుధాకర్ ,పెనుబర్తి గ్రామ నాయకులు, కత్తిపెంచల స్వామి, కత్తిసురేష్, మహిళకార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన గణేష్ నిమజ్జనాలు

విశాలాంధ్ర - ముత్తుకూరు : ఈనెల 18వ తేదీ నుండి ప్రారంభమైన గణేష్ ఉత్సవాలు మండలంలో బుధవారంతో నిమజ్జనాల ప్రక్రియత ముగిసింది. పంటపాలెం తూర్పు వీధిలో ఏర్పాటుచేసిన భారీ గణనా థుని విగ్రహాన్ని గ్రామంలో ఊరేగించి అనంతరం బంగాళాఖాతంలో నిమజ్జనంచేశారు. ఈ విగ్రహానికి ఏర్పాట్లు ను ఏర్పాటు నుండి నిమజ్జనం వరకు గ్రామంలో ప్రతిరోజు పూజా కార్యక్రమాలతో పాటు సాంస్కృతి కార్యక్రమాలను కూడా నిర్వాహకులు నిర్వహించారు. చివరి రోజు పార్లపల్లి ఖుషి నాథ్ రెడ్డి, బొబ్బ గౌతంరెడ్డి, అంబటి హేమంత్ రెడ్డి, రామాయణం హితేష్‌ల ఆధ్వర్యంలో ఊరేగింపు కార్యక్రమం నిర్వ హిం చారు నిర్వాహకులు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కావలి ఎడవల్లి విద్యార్థినికి ఉపాధ్యాయుల అభినందనలు

విశాలాంధ్ర -అనుమసముద్రంపేట: నెల్లూరులో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ ఎంపికలలో అండర్ -14 బాలికల విభా గంలో విజేతగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీ లకు ఎంపికైంది. ప్రతిభ కనబరిచే రాష్ట్ర స్థాయికి ఎంపికైన కావలి యడవల్లి విద్యా ర్థిని బందా కాత్యాయణిని ప్రధానో పాధ్యాయులు వెంకటేశ్వరరావు, ఉపాధ్యా యులు గ్రామ స్తులు అభినందనలు తెలిపారు.నవంబర్ నెలలో కడపలో జరుగ బోవు ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్ కు నెల్లూరు జిల్లా కబడ్డీటీంకి ఎంపిక అయిందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచే విధంగా శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు గురవయ్యను ప్రత్యేకంగా అభినందించారు.

అసైన్డ్ భూముల అర్డినేన్స సవరణ చట్టాన్ని రద్దుచేయాలి

: అఖిల భారత కూలీ సంఘం

- గూడూరులో ఈనెల 30న జరిగే (ఏఐకెఎంఎస్) జిల్లా సదస్సును జయప్రదం చేయండి: జిల్లా కన్వీనర్ డిపి పోలయ్య

విశాలాంధ్ర - రాపూరు : జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నూతనంగా తెచ్చిన అసైన్మెంట్ భూముల, సవరణ చట్టాన్ని వెంటనే ఉప సంహరించుకోవాలని, భూస్వాముల నుంచి తిరిగి అసైన్మెంట్ లబ్దిదా రులకు భూమి అప్పగించాలని, భూస్వాముల ఆధీనంలో ఉన్న బంజర్,మిగులు భూములను, పేదలకు పంచాలని, 2013 భూ సేకరణ చట్టాన్ని ప టిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గూడూరులో ఈ నెల 30న జరుగు (ఏఐకెఎంఎస్) జిల్లా సదస్సును జయప్రదం చేయాలని,(ఏఐకెఎంఎస్) జిల్లా కన్వీనర్ డి పి పోలయ్య తెలిపారు.

ఊరు, పేరు లేని పాఠశాల

---- బాధ్యత మరిచిన విద్యాశాఖ ----

విశాలాంధ్ర - వరికుంటపాడు: మండలంలోని గొల్లపల్లిలోని ప్రభు త్వ పాఠశాలకు సుమారు పది నెలల నుంచి ఊరు పేరు లేకపో వడం ఆశ్చర్యంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. ప్రతి పాఠశాల ముందు ప్రాథమిక పాఠశాల లేదా ఉన్నత పాఠశాల మరియు గ్రామం పేరు ఉండడం సహజం. కానీ ఇక్కడ మాత్రం సుమారు పది నెలల నుంచి కాళీ బోర్డు కనిపిస్తున్న విద్యాశాఖ అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం శోచనీయమని పలువురు ఆక్షేపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందిస్తారేమో వేచి చూడాలి.

ఏపీలో విస్తరిస్తున్న ఎస్ఎంఎఫ్‌జి సేవలు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎంఎస్‌జి గృహశక్తి సంస్థ నూతన శాఖలను విస్తరిస్తూ సేవలను అందిస్తుందని, ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ పాట్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఏలూరులో తమ సంస్థ ఒక శాఖను ప్రారంభించిందని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో 8 శాఖలు ఉన్నాయని, ఏలూరు ప్రాంతంలో నూతనంగా ఏర్పాటుచేసిన శాఖతోపాటు తొమ్మిదిగా ఉన్నట్లుతెలిపారు. తమ సంస్థకు ప్రజా ఆదరణ మెండుగా ఉందనితెలిపారు. 2024లో 2,3 కొత్త శాఖలను ప్రారం భించాలని సంస్థ చూస్తుందని తెలిపారు. తగినంతగా ఋణ సేవల ను పొందని వర్గాలకు, సరసమైన గృహ రుణ ఉత్పత్తులను తీసుకు రావడం, నయా ఆశా, నయా విశ్వాస్ అనే దాని నినాదానికి కట్టు బడి ఉందని తెలిపారు. హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలలో ఒకటైన ఎస్ఎంఎస్‌జి గృహశక్తి అని తెలిపారు. రాష్ట్ర మంతటా వీలైనంత ఎక్కువ మందికి సరసమైన ధరల్లో గృహాలను అందుబాటులోకి తీసుకురావాలనే సంస్థ యొక్క దృఢమైన లక్ష్యమని తెలిపారు. భారతదేశంలో సరసమైన గృహాల విభాగం ఆకట్టుకునే వేగంతో అభి వృద్ధి చెందుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రజలకు అందుబాటులో తమ సంస్థ సేవలందిస్తుందని తెలిపారు. కష్టమర్ల స్వంత ఇంటి కలను నెరవేర్చే లక్ష్యంతో తమ సంస్థ పనిచేస్తుందని తెలిపారు. ప్రజలు తమ సంస్థను ఆదరించాలని కోరారు.

కామాక్షితాయి భూములు వేలం పాట

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం : మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసియున్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి ఆలయ భూములు బుధవారం పొదలకూరు మండలం, చిట్టేపల్లి గ్రామంలో గల 155.00 ఎకరాలు మెట్ట భూమికి గాను 5 సంవత్స రములు కాలపరిమితికి బుధవారం ఉదయం చిట్టేపల్లి గ్రామం నందు దేవస్థాన చైర్మన్ శ్రీపుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు గారి అధ్వర్యంలో, దేవస్థాన సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహ ణాధికారి శ్రీ విరూపావర్ముల గిరికృష్ణచే బహిరంగ వేలం పాటలు నిర్వహించబడినవి. ఈ వేలంపాటలుగాను సంవత్సరము మక్తా రూ 281300/-గా లభించినది. దేవదాయశాఖ ఇన్స్పెక్టర్ ఈ వేలం పాటలను పర్యవేక్షించారు. ఈకార్యక్రమములో దేవస్థాన సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

నేడు ఎంఈఓ నూకతోటి ప్రసాద్ సంస్మరణ సభ

: బిటిఏ నాయకులు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: కందుకూరు మండల విద్యాశాఖ అధికారిగా పనిచేస్తూ ఇటీవల మరణించిన నూకతోటి ప్రసాద్ సంస్మరణ సభ నేడు (28)వ తేదీన గురువారం ఉదయం 10 గంటలకు కందుకూరు బాలికల ఉన్నత పాఠశాలలో బహుజన టీచర్స్ అసోసియేషన్ (బి టి ఏ) ఆధ్వర్యంలో నిర్వహించ బడు తుందని బిటిఏ రాష్ట్ర అడిషనల్ సెక్రటరీ సంఘ.మహేంద్ర, మండ లశాఖ అధ్యక్షులు పి.ప్రసాదు రావు,మండలశాఖ ప్రధానకార్యదర్శి దేపూరి శివనారాయణ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంస్మరణ సభకు కందుకూరు డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, కందుకూరు మండల విద్యా శాఖ అధికారులు, బాలురు మరియు బాలికల ప్రధాన ఉపాధ్యాయులు, బి టి ఏ రాష్ట్ర మరియు జిల్లా నాయకులు విచ్చేయుచున్నారని అన్నారు . కావున ఉపాధ్యాయులు మరియు నూకతోటి ప్రసాద్ అభిమానులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిటిఏ వలేటివారిపాలెం మండల శాఖ తరపున కోరుచున్నామని అన్నారు

ఉద్యోగ ఉపాధ్యాయ లోకానికి నేడు చీకటి రోజు: ఆప్తా

విశాలాంధ్ర - బ్యూరో నెల్లూరు : ఉద్యోగులుఉపాధ్యాయులు పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని ఉద్యమాలు చేస్తున్న తరుణంలో శాసన సభలో మెజారిటీ వున్నందున రాష్ట్రంలో ఉన్న మూడున్నర లక్షల మంది సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల మనో భావాలకు వ్యతిరేకంగా నేడు శాసనసభలో జిపిఎస్ బిల్లు ను ఆమోదించింది. పాత పెన్షన్ విధానం వలన 40 సంవత్సరాల తరువాత ప్రభుత్వం పై పెనుభారం పడుతుందనీ, కాంట్రిబ్యూషన్ పెన్షన్‌లో ప్రభుత్వ కాంట్రిబ్యూషన్‌ను కూడా లేకుండా జిపిఎస్ విధానం తేవడం దారుణం. దీనిని ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ ఖండిస్తుంది. రాష్ట్రంలో ఉపాధ్యాయ మరియు విద్యారంగ నిపుణులకు అభిప్రాయా లకు విరుద్ధంగా ఎన్ఇపినీ అమలులోకి తెచ్చారు. స్కూల్ మెర్జింగ్ చేయటం ద్వారా ప్రభుత్వ ప్రాథమిక విద్యారంగంను నాశనము చేశారు .ఉద్యోగ మరియు ఉపాధ్యాయులకు ఇష్టం లేకుండా ఐ ఆర్ కంటే తక్కువగా చరిత్రలో లేని విధంగా పిఆర్‌సి ఫిట్మెంట్ ఇచ్చి ఘనత వహించారు. ప్రస్తుతం ఓపిఎస్ కావాలి అనే ఉద్యోగ ఉపాధ్యాయులు పోరాడుతుంటే ప్రభుత్వ విధానం పేరుతో జిపిఎస్ ను అమల్లోకి తెస్తున్నారు. అధికారంలోకి వచ్చినప్పుడు ప్రభుత్వ విధానం పేరుతో ప్రభుత్వం ఏకపక్షంగా విధాన నిర్ణయాలు తీసుకుంటే వ్యవస్థలో వచ్చే వచ్చే మార్పులు చేర్పులు తీవ్ర ప్రభావం చూపు తాయి. ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలు మొట్ట మొదటిసారిగా ఏళ్ల తరబడి పెండింగ్‌లో పెడుతూ చరిత్ర సృష్టిస్తు న్నారు. ప్రజా సంక్షేమం పేరుతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్న ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులను చిన్న చూపు చూడటం బాగాలేదు. దేశంలో అనేక రాష్ట్రాలు పాత పెన్షన్ విధానం పునరుద్ధరిస్తుంటే మన రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జిపిఎస్ విధానం అమలులోకి తెచ్చి ఉద్యోగ ఉపాధ్యాయుల సంక్షేమం కు గండి కొడుతుంది. నేటికీ ఉద్యోగ మరియు ఉపాధ్యాయులకు రావల సిన సరెండర్ లీవ్ లీవ్ బకాయిలు సుమారు రెండు సంవత్సరాల పైగా పెండింగ్లో ఉన్నాయి అలాగే మెడికల్ బిల్లులు ఏపీజి ఎల్ఐ బిల్లులు అనేకం పెండింగ్లో ఉన్నాయి. ప్రభుత్వం వీటిని చెల్లించడం కొరకు సంఘాలతో జరిగిన సమావేశాల్లో వాయిదాల మీద వాయి దాలు చెపుతూ వస్తుంది . చివరి వాయిదాగా చెప్పిన సెప్టెంబర్ నెల కూడా అయిపోవస్తుంది ఇంతవరకు వీటి చెల్లింపు పై ఎటువంటి చర్యలు తీసుకోలేదు సిపిఎస్ జిపిఎస్‌లకు ఆప్షన్ ఇచ్చిన విధంగా ఓపిఎస్‌కు కూడా ఆప్షన్ అవకాశం ఇస్తే బాగుంటుంది. ఎవరికీ ఇష్టం వచ్చిన విధానంలో వారు వెళతారు . ప్రభుత్వం ఈ విషయంలో పునరాలో చన చేయవలసిందిగా ఆప్తా అధ్యక్షుడు బచ్చు దేవిడ్ చిన్న బాబు, ఆప్తాప్రధాన కార్యదర్శి కంచర్ల మధుసూదనరావు రాష్ట్ర మహిళా కార్యదర్శి పద్మావతి ఆర్థిక కార్యదర్శివేణుగోపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కాపులకు సముచిత స్థానం కల్పించలేదు

రాజకీయ భవిష్యత్తు ప్రారంబించింది కాపుల పార్టీలో కాదా? ● దోచుకోవడం, దాచుకోవడంపైనే ఎమ్మెల్యే కు శ్రద్ధ
● స్థానిక ఎమ్మెల్యే పై మండిపడ్డ టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి

విశాలాంధ్ర - కావలి: కాపులకు స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి సముచితస్థానం కల్పించడం లేదని, గత టిడిపి ప్రభు త్వం కాపులకు సముచిత స్థానం కల్పిం చిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కాపునేత, కావలి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్‌కు నిరసనగా స్థానిక టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు అధ్వర్యంలో చేపట్టిన 14వ రోజు రిలే నిరహరదీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈరిలేనిరాహార దీక్షలో పెద్దఎత్తున కాపు సామాజిక వర్గీయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మలిశెట్టి వెంకటేశ్వర్లు వైసీపీ ప్రభుత్వంపై నిప్పులు జరిగారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించినటువంటి చంద్రబాబు ని అక్రమ అరెస్టు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. నియోజక వర్గంలో గత టిడిపి ప్రభుత్వంలో కాపులు అత్యంత ప్రధానమైన టువంటి రాజకీయ పదవులు అనుభవించారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నాలుగున్నర సంవత్సరంలో ఒక్క కాపు నాయకుడి కన్నా ప్రాధాన్యత ఇచ్చారా? అని ప్రశ్నించారు. రాజకీయ భవిష్యత్తు ప్రారంబించింది కాపుల పార్టీలో కాదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి దోచుకో వడం, దాచుకోవడంలో బిజీగా ఉన్నారని ఎద్దేవ చేశారు. గ్రావెల్ ఇసుక మట్టిమాఫియాలకు కావలి నియోజకవర్గం అడ్డాగా మారిపో యిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ప్రభాకర్ నాయుడు, నియోజకవర్గంలోని కాపు నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధం కావాలి

- విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి
- ప్రజల పై మోపిన విద్యుత్ అదనపు భారాలను రద్దు చేయాలి : వామపక్ష నాయకులు
- నినాదాలతో హోరెత్తిన కలెక్టరేట్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి నియంత పాలనను విడనాడాలని, వామపక్షాల నేతలు వైసిపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రంలో విద్యుత్ చార్జీల పెంపుదల, ప్రజా ఉద్యమాల నిర్బంధం తదితర అంశాల పై, సిపిఐ, సిపిఎం, (ఎం ఎల్), ఏఐటీయుసి, ఏఐఎస్ఎఫ్, న్యూ డెమోక్రసీ, మొత్తం 10 వామపక్షాల పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని ఉధృ తంగా నిర్వహించారు. తొలుత స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో నేతలు, కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యు లు డి. జగదీష్ మాట్లాడుతూ చెత్త పన్ను, విద్యుత్ చార్జీల పేరుతో అదనపు భారాలు, ఇంటి పన్ను, పెట్రోల్, డీజిల్, నిత్యవసర సరుకుల ధరలు గతంలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ ప్రభుత్వం పెంచిందని విమర్శించారు. ఇతర రాష్ట్రాలలో స్మార్ట్ మీటర్లు ధరలు7900 రూపాయలుగా ఉంటే మన రాష్ట్రంలో అదే మీటర్లు 32 వేల రూపాయలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించడం, ఈ స్మార్ట్ మీటర్ల ద్వారా రైతులకు ఉచిత కరెంటు అనే విషయాన్ని పూర్తిగా విస్మరించి రైతాంగా మోసం చేయాలని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని జగదీష్ విమ ర్శించారు రాష్ట్రంలో సామాన్యులు మోయ లేని రీతిలో ప్రభుత్వంనాలుగు సంవత్సరాల ఏడు సార్లు విద్యుత్ చార్జీలను పెంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర సరుకుల ధరలు అందని రీతిలో పెరిగాయని అన్నారు. ప్రజా సమస్య లను ప్రభుత్వం పరిష్కరించకపోగా, ధరలను పెంచి సామాన్యుల పై పెనుభారాలను మోపిందన్నారు. కేవలం ధనార్జనే ధ్యే యంగా ప్రభు త్వం పాలన సాగిస్తూ ఉందని ఎద్దేవా చేశారు. ప్రశ్నిం చిన గొంతును నొక్కేలా ప్రభుత్వ విధివిధా నాలను అవలంబిస్తూ, నియంతల జగన్మో హన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శిం చారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రశ్నించిన వారిపై, జగన్ ప్రజా నిర్బంధం చేస్తూ సాగిస్తున్నాడన్నారు. నిర్బంధించడమే కాకుండా అనేకమంది పై అక్రమ కేసులు బనా యిస్తూ పరిపాలిస్తున్నారన్నాడు. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పై జగన్ అణచివేసే ధోరణిలో కేసులు పెట్టి ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. తక్షణమే పెంచిన కరెంటు చార్జీలనుతగ్గించాలని,స్మార్ట్ మీటర్లను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ అప్రజా స్వామిక, నిరంకుశ వైసీపీ ప్రభుత్వ పాలనను విడనాడాలన్నారు. లేనిపక్షంలో తమ 10 కమ్యూనిస్టు పార్టీలు ఏకమై రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొడతామని హెచ్చరిం చారు. సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.రాఘవులు మాట్లాడుతూ ప్రజలపై అదనపు సర్దు బాటు చార్జీల పేరుతో గతంలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ ప్రభు త్వం మోపుతుండడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్‌ను అందజేయాలని, 200 యూనిట్లు లోపు వినియోగించుకునే పేద లందరికీ ఉచిత విద్యుత్‌ను అందజే యాలని డిమాండ్ చేశారు. 2022న ప్రవేశ పెట్టిన విద్యుత్ సవరణ బిల్లును తక్షణమే ప్రభు త్వం సంహరించుకోవాలని, లేని పక్షంలో పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వా న్ని హెచ్చరించారు. ఈ ధర్నాలో సిపిఐ జిల్లాసహాయ కార్యదర్శి మాలకొం డయ్య, నగర కార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయి, , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిరాజ్, ఆనం దరావు, షాన్వాజ్, నందయ్య ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ కే.జిలాని, కే.ఆంజనేయులు, రైతు సంఘం నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ముక్తియార్ సిపిఐ నగరనా యకు లు వి.నాగేంద్ర, , కె.సతీష్, ప్రత్యుష్, కేశవరావు, శ్రీనివాసులు నెల్లూరు రూరల్ మం డలనాయ కులుచిన్నంకయ్య, ఆదినా రాయణ సిపిఎం నాయకులు మాదాల. వెంకటేశ్వర్లు,చంద్ర రాజగోపాల్, మోహన్ రావు కత్తి శ్రీనివాసులు, కె.అజయ్ కుమార్, నాగేశ్వరరావు,¯ ంహనాబేగం, మస్తాన్బి సిపిఐ ఎంఎల్(న్యూ డెమోక్రసీ)రాష్ట్ర నాయ కులు జాస్తి కిషోర్‌బాబు,లక్ష్మారెడ్డిజిల్లా నాయకులు యానాదయ్య, సిపిఐ ఎంఎల్ నాయకులు సాగర్, రాంబాబు, లతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న వామపక్ష పార్టీల నాయకులు కార్యక ర్తలు పెద్ద ఎత్తున ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి కళాకారులుపాడినపాటలుఈ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

అక్టోబర్ 2న శాంతియుత ర్యాలీ: టిడిపి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరు నగరంలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో బుధవారం నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన నెల్లూరు జిల్లా ముఖ్య నేతల సమావేశం జరిగింది. కార్యక్రమానికి మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండించారు. అనంతరం వారు పలు అంశాల పై చర్చించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు నిరసనగా రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలతో పాటు జిల్లా లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని తీర్మానించారు. బాబు తో నేను కరపత్రాలు ప్రతి ఇంటికి చేరాలని నియోజకవర్గాల ఇంఛార్జి లకు సూచించారు. ఈ సందర్భంగా టీడీపీ జాతీయఅధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా నగరంలో అక్టోబర్ 2 న ఉమ్మడి నెల్లూరుజిల్లాఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించాలని తీర్మానించారుసమావేశంలో తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నరసింహ యాదవ్, మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీ, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్, కంభం విజయరామిరెడ్డి, మాజీ మంత్రి తాళ్ళపాక రమేష్ రెడ్డి, కావలి నియోజకవర్గం ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి పాల్గొన్నారు.

రుద్రకోట లోపూజారిపై దేవస్థాన ధర్మకర్త దౌర్జన్యం

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం రుద్రకోట నందు గ్రామప్రజలు గ్రామదేవత గా కొలిచే అంకాలపరమేశ్వరి అమ్మవారి దేవస్థాన ధర్మకర్తగా వ్యవహరిస్తున్న ఆళ్ల నారపరెడ్డి అదే దేవస్థానం నందు నిత్యం అమ్మవారికి పూజలు చేసే పూజారి బాలకో టయ్య మీద దాడి చేయటం గ్రామస్తులం దరిని విస్మయానికి గురిచేసింది. బాధితుల వివరాల మేరకు రుద్రకోట గ్రామంలో ఉన్న అంకాలపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో పూజా రిగా పనిచేస్తున్న బాలకోటయ్య దేవస్థానం తాళాలు కోసం వెళ్లగా, నారపరెడ్డి దుర్భాషలాడుతూ తాళాలను ఇవ్వడం జరిగింది. దేవస్థానంకి వెళ్లిన పూజారి దేవస్థానం తలుపులు తెరవాలని చూడగా అందులో 2 తాళాలు లేకపోవడంతో ధర్మకర్త ఇంటికి వచ్చి విషయం తెలియజేయగా కోపానికి గురైన నారపరెడ్డి, పూజారిని అందుబాటులో ఉన్న రాయితో గాయపరిచాడు. నారపరెడ్డి గ్రామంలో మద్యం బెల్ట్ దుకాణం నిర్వహిస్తుండగా, ఇటీవల కాలంలో అతనికి కోర్టు 14 రోజులు రిమాండ్ కూడా విధించింది. ఇటువంటి వ్యక్తిని దేవస్థాన ధర్మకర్తగా కొనసాగించటం మంచిదికాదని, వెంటనే తొలిగించాలని గ్రామస్థులు కూడా కోరుతున్నారు. గాయపడిన పూజారి నుండి రూరల్ పోలీసులు ప్రాథమిక నివేదిక తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై పోలిస్ అధికారులు కటినమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర జంగమ సంఘ నాయకులు కోరారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో సత్య సాయి సేవా ట్రస్ట్ అధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు వ్యాసర చన పోటీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు గణేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నా మని, అందులో భాగంగా ఈరోజు ఎమ్మెస్సార్ కాలేజీలో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పోటి లలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేయడం జరుగుతుందని, విజేతలు అయిన వారు తరువాత రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు. చదువులోనే కాకుండా విద్యార్థులను అన్ని రంగాల్లో ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న అధ్యాపకులకు, కళాశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు.

ప్రకాశంకు యు.జి.సి అటానమస్: కరస్పాండెంట్ రామయ్య

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: సాధించడం ఒక విజయమైతే దానిని సక్రమ నిర్వహణతో విజయ పథంలో నడిపించడం సమర్థవంతంగా నిలుస్తుందని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యు. జీ.సి.) బుధవారం తమ కాలేజీకి అటానమస్ గుర్తింపు ని సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. తమతో పాటు లెక్చరర్లు, ఇతర సిబ్బందిపై కూడా ఈ గుర్తింపు బాధ్యతలు పెంచిందని గుర్తించుకోవాలన్నారు. యు జి సి గుర్తింపు సాధించడంలో అందరూ సమిష్టిగా ఎంతో కీలకంగా వ్యవహరించి ఈ విజయాన్ని సాధించామని అభినందించారు. డైరెక్టర్ డాక్టర్ కే.విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసలు కోర్చి అందరం సాధించుకున్న అటానమస్ గుర్తింపును విద్యార్థులకు బహుళార్థకంగా ఉపయోగించాలని కోరారు. యాజమాన్యం విజయ ఫలాలను అందరికీ వర్తింప చేస్తామని అభయమిచ్చారు.కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్.రవికుమార్ మాట్లాడుతూ కరస్పాండెంట్ దీర్ఘకాల ఆకాంక్ష నెరవేరిన ఈరోజు అందరికీ పండుగేనని అభివర్ణించారు. వైస్ ప్రిన్సిపాల్ వి.హరిబాబు, అకడమిక్స్ ఇంన్ చార్జ్ ఎస్.ఎన్ .మీరావలి, అకడమిక్స్ సహాయకులు జి.ప్రసాద్,సి ఎస్‌సిహెచ్‌ఓడి ఎంఎం రాయుడు,యం బి ఎ ఐసి డాక్టర్ పావని, ఫస్ట్ ఇయర్ హెచ్ ఓడి డాక్టర్ సూరియా, అడ్మిషన్స్ ఐసిడి.కొండ లరావు తదితరులు పాల్గొన్నారు. తోలుత ఈమెయిల్ సమాచారం అందగానే విద్యార్థులు, సిబ్బంది పెద్ద ఎత్తున బాణా సంచా మోగిస్తూ నృత్యాలు చేసి ఆనందాన్ని పంచుకున్నారు.

ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించడమే జగనన్న ఆరోగ్య సురక్ష ప్రధాన అంశం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ప్రజలకు ఆరోగ్యం పట్ల చైతన్యం కల్పిస్తూ, ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి, ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా ఆరోగ్య భద్రత కల్పించడమే జగనన్న ఆరోగ్య సురక్ష ప్రధాన ఉద్దేశంఈనెల 30 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను నిర్వహించనున్నా రు జగనన్న ఆరోగ్య సురక్ష కా ర్యక్రమంలో భాగంగా ఒక విడ తలో వాలంటీర్లు జగనన్న సుర క్ష, ఆరోగ్యశ్రీపై ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పిస్తారని, రెండో విడతలో మెడికల్ ఆఫీసర్, ఏ ఎన్ఎం, ఆశ కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి ఏడు రకాల పరీక్ష లు చేసి, వారిని జగనన్న సురక్ష క్యాంపునకు తీసుకొచ్చి వైద్యు ల పర్యవేక్షణ లో వైద్య సేవలు, మందులు అవసరమైన వారికి ఇస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులకు కూడా వైద్య సేవలు అవసరమైన వారి ని రెఫర్ చేయటం జరుగు తుం దని,అందులో భాగంగా బుధ వారం రాపూరు 1సచివాలయం ఏరియాలో 5టీములు గా సర్వే నిర్వహించడం జరుగుతుందని హెల్త్ సూపర్వైజర్ లింగం మూర్తి తెలియజేసారు.

అధికారం మాటున ప్రతిపక్ష పార్టీలను అణచివేయాలని చూస్తున్న ముఖ్యమంత్రి జగన్

- నియోజక వర్గం టిడిపి ఇంఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు

15 వ రోజుకు చేరిన రిలే నిరాహారదీక్షలు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలను అణచి వేయడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చూస్తున్నారని నియోజక వర్గం ఇంఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆరోపించారు. బుధవారం పార్టీ కార్యాలయం ఆవరణలో జరిగిన రిలే నిరాహార దీక్షల్లో ఆయన మాట్లాడారు.చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా, కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 15వ రోజుకు చేరాయి. దీక్షలో నియోజ వర్గంలోని అన్ని మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వ రరావు మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టుతో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టకు ఎటువంటి మసకబారదని, జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతిపక్షాలపై సాధింపు కక్ష సాధింపు ధోరణి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ దీక్ష ముగింపు సందర్భంగా దీక్షలో ఉన్న నాయకులకు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేశారు. ఈ కార్యక్రమములో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు నాదెళ్ల వెంకట సుబ్బారావు, చెరువుపల్లి మాల్యాద్రి,కూనం నరేంద్ర, రెబ్బవరపు మాల్యాద్రి, చుండూరి శీను, యర్ర ముసలయ్య, రాచగర్ల శివ, ముతకని బ్రహ్మయ్య, సుబ్బారెడ్డి, ముల్లపాటిమహేష్,గొత్తుల జనార్ధన్, అమ్మన బ్రోలు మాధవ, మిరియం భాస్కర్, అల్లం సుబ్బారావు, చావా వెంకటేశ్వర్లు కాలేషా, మహిళానాయకులుఅధికారప్రతినిధిబత్తినఆదెమ్మ,ద్రాక్షాయిని,పొడపాటిరాధమరియు నియోజకవర్గంలోని ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

యువ రక్తదాతకు రెడ్ క్రాస్ సత్కారం

విశాలాంధ్ర - కావలి : అన్నమయ్య జిల్లా రాయచోటి కి చెందిన ప్రముఖ యువ రక్తదాత డాక్టర్ సయ్యద్ మొయినుద్దీన్ ను బుధవారం కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ దాకారపు రవిప్రకాష్ మాట్లాడుతూ మొయినుద్దీన్ కోవిడ్ మృతులకు అంత్యక్రియలు నిర్వహించడం ద్వారా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందారని అన్నారు. ఇప్పటి వరకు 45సార్లు రక్తదానం చేసి యువ రక్తదాతగా రికార్డు నెలకొల్పారని అన్నారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా స్థానిక నార్త్ జనతాపేట లోని మదీనా మస్జీద్ లో జరిగిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసి రక్తదాతలకు స్ఫూర్తి కలిగించారాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా పాలకమండలి సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్, రెడ్ క్రాస్ సభ్యులు హరినారపరెడ్డి, డాక్టర్ రేవంత్ కుమార్, డాక్టర్ ఖలీల్ అహ్మద్, మొగల్ సలీం బేగ్, మధురాంతకం నర్మద, మంగళగిరి వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు గంధ మహోత్సవం

విశాలాంధ్ర - నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు కోటమిట్టలోని మీరా మొహిద్దీన్ దర్గాలో గురువారం గంధ మహోత్సవం నిర్వహించేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. 42వ డివిజన్ కార్పొరేటర్, మసీదు దర్గా చైర్మన్ హాజీ కరిముల్లా ఆధ్వర్యంలో బుధవారం గంధ మహోత్సవం ఏర్పాట్లుచేశారు.గంధమహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను 42వ డివిజన్ కార్పొరేటర్ హాజీ కరిముల్లా దర్గాలో పరిశీలిం చారు. మీరా మొహిద్దీన్ దర్గా సెక్రటరీ ఉమర్ ఫారుక్ మాట్లాడుతూ గత పాతికేళ్ళుగా మీరా మొహిద్దీన్ దర్గాలో గంధ మహోత్సవం హాజీ కరిముల్లా ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతోందన్నారు. గురువారం కూడా ఆయన ఆధ్వర్యంలో గంధ మహోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ గంధ మహోత్సవంలో పాల్గొంటారని ఆయన వివరించారు. భక్తులు వేలాదిగా తరలివచ్చి గంధ మహోత్సవంలో పాల్గొనాలని హాజీ కరిముల్లా, ఫారూఖ్ పిలుపునిచ్చారు.

తెలుగుదేశం రిలే దీక్షకు సంఘీభావం తెలిపిన సిపిఐ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: చంద్రబాబు అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ చేస్తున్నటువంటి రిలే నిరాహార దీక్షలకు పోరాటాలకు సిపిఐ తమ సంపూర్ణ మద్దతును సంఘీ భావాన్ని ఇస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నెల్లూరు జిల్లా ఇన్చార్జ్ జగదీష్ అన్నారు. బుధవారం నెల్లూరు జిల్లా పర్య టన విచ్చేసిన ఆయన మినీ బైపాస్ రోడ్ లోని జిల్లా తెలుగుదేశం కార్యాలయం ఎదుట తెలుగు మహిళలు చేస్తున్నటువంటి రిలే నిరాహార దీక్ష వద్దకు వెళ్లి తన సంఘీభావాన్ని ప్రకటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన మరి పెరిగిపోయిందని జగన్మోహన్ రెడ్డి నియంతగా రాష్ట్రాన్ని పరిపాలిస్తూ రాశులని ప్రతిపక్షాలను ఇతర రాజకీయ పక్షాలను అణచివేసేందుకే జీవో నెంబర్ ఒకటి తీసుకువచ్చి తద్వారా పోలీసుల రాజ్యాంగ రాష్ట్రాన్ని మార్చారని రాష్ట్రంలోని సామాన్య ప్రజలు ప్రతివక్ష నాయకులు ఉద్యోగులు, ఉపాధ్యాయులు కార్మికులు తమ సమస్యలపై గళం విప్పాలంటే అధికారులకు విన్నవించాలంటే వారి పైన అక్రమ కేసులు బనాయిస్తూ వారిని హౌస్ అరెస్ట్ చేస్తూ రాజ్యాంగాన్ని తుంగలోద్దకి జగన్ తన ఇష్టాను సారంగా పరిపాలన సాగిస్తున్నారని జగదీష్ ఆరోపించారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ కలయికలు కూడా జగదీష్ స్వాగతిస్తూ అయితే జనసేన అధినేత బిజెపితో కూడా సత్సంబంధాలు పెట్టుకోవాలని అటువంటి ప్రయ త్నాన్ని జగదీష్ తప్పు పట్టారు అసలు చంద్రబాబు నాయుడు అరెస్టు వెనుక జగన్మోహన్‌రెడ్డికి అమిత్‌షా అండ్ ఉందని జగదీష్ ఆరోపించారు కనుక బిజెపి వైసిపి రెండు కలిపి దేశాన్ని రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నాయని దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధం కావా లని ఆయన ఈ సందర్భంగా వారిని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, నెల్లూరు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సిపిఐ నాయకులు జిల్లా సహాయ కార్యదర్శి మాలకొండయ్య నగర సహాయ కార్యదర్శి సిరాజ్ సిపిఐనగర నాయకులు నాగేంద్ర, ముక్తియార్, రూరల్ నాయకులు ఆదినారాయణ ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జిలాని ఖాన్, తదితరులు పాల్గొన్నారు

ప్రజలు తిరగబడే రోజులు దగ్గర ఉన్నాయి

- టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : వైసీపీ ప్రభుత్వం పై ప్రజలు తిరగబడే రోజులు దగ్గర వద్దాయాని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి మాలేపాటి సుబ్బానా యుడు తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కావలి నియోజకవర్గ టిడిపి పార్టీ కార్యాలయం వద్ద సుబ్బానాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కాపు సంఘ నాయకులు, కార్యకర్తలు, నియోజక వర్గంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు 14వ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. దీక్ష శిబిరంలో సుబ్బానా యుడు మాట్లాడుతూ 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు రూ.118 కోట్లు అవినీతి చేశారంటూ ఆరోపిస్తూ అరెస్టు చేయడం చాలా దౌర్భాగ్యం అన్నారు. ఈ నాలుగున్నర సంవత్సర కాలంలో తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను తప్పుడు కేసులు బనాయించి, హింసి ంచడమే లక్ష్యంగా జగన్ ప్రభుత్వం ప్రవర్తిస్తుందని, ప్రజలు అన్ని గమని స్తున్నారని, తిరగబడేందుకు సిద్ధంగా ఉన్నారని, దీనంతటికీ ప్రతిఫలంగా జగన్ కు జీవితకాలం జైలు ఖాయమని హెచ్చరించారు. దీక్షలో పాల్గొన్న నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బొమ్మి సురేంద్ర మాట్లా డుతూ సంక్షేమం అంటే గుర్తొచ్చేది తెలుగుదేశం పార్టీనే అని, కాపులకు గత తెలుగుదేశం ప్రభుత్వంలో 1000 కోట్లు మంజూరు చేసిన ఘనత చం ద్రబాబు నాయుడు దే అన్నారు. అలాగే 5శాతం రిజర్వేషన్ కల్పించారని, ఇప్పటి వైసిపి ప్రభుత్వం ఆ 5 శాతం రద్దు చేసిందని తెలియజేశారు. ఒక్క కాపుల కే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని అందించిన ఘనత టిడి పిదే అని అన్నారు. ప్రస్తుతం కక్ష ధోరణితో జరుగుతున్న కార్యక్రమాలను ప్రజలందరూ గమనిస్తున్నారని, వీటిని ఖండించే సమయం ఆసన్నమైందని ప్రజలకు పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు "కాపుల ఐక్యత వర్ధిల్లాలి", "మేము సైతం - బాబు కోసం", "సైకో పోవాలి- సైకిల్ రావాలి", "తెలు గుదేశం పార్టీ వర్ధిల్లాలి", "మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేశారు.

మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - కావలి: మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా పట్టణంలోని వైకుంటపురం మదీనా మసీదు నందు బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. నెల్లూరు ముఫ్తీ అబ్దుల్ హాఫ్ సాబ్ ప్రార్థనలతో శిబిరాన్ని ప్రారంభించారు. డివిజన్ హాజీ ముఫ్తీ ఖలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో వైకుంటపురం మసీదు కమిటీ సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 80 మంది రక్తదానం చేసారు. డాక్టర్ ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ మా సంస్థ ముఖ్య ఉద్దేశం ప్రేమ, సోదర భావం, మానవ విలువలు మానవ జాతికి తెలియజేసి, కుల మతాలకతీతంగా మనిషి తో మనిషిని, హృదయంతో హృదయాన్ని కలపటమే అని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ షేక్ హాలీ మౌలాలి, డాక్టర్ షేక్ అక్బర్ షాహ్,డాక్టర్ ఎ ఉమాచంద్, డాక్టర్ కే ఆనంద్ కుమార్, డాక్టర్ సయ్యద్ మొయినుద్దీన్, మొహ మ్మద్, సాదిక్ హుస్సేన్, రెడ్‌క్రాస్ ముఖ్యులు గంధం ప్రస న్నాం జనే యులు, డాకారపు రవి ప్రకాష్, పట్టణ ముస్లిం ప్రముఖులు, మొగల్ సలీం బేగ్, షేక్ అబ్దుల్ రషీద్, పటాన్ నవాజ్ ఖాన్, షేక్ నాయబ్ రసూల్, సర్దార్ కిర్మీణి, షేక్ దస్తగిరి, షేక్ కరిముల్లా, షేక్ బాదుల్లా, తదితరులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి నుంచి జిల్లాలో కలిసి పనిచేయనున్న టిడిపి జనసేన

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: తెలుగుదేశం, జనసేన పార్టీల పొత్తులో భాగంగా బుధవారం మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి, టీడీపీ బృందం, జనసేన జిల్లా పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి, జనసేన బృందంతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు ఐక్యకార్యాచరణపె చర్చించుకున్నారు. సైకో పాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగించేందుకు భవిష్యత్తులోజిల్లాలో కలిసి పోరాటాలు చేయాలని తీర్మానించారు. టీడీపీతో కలిసి అడుగులో అగుడు కలుపుతామని, ప్రజా పరిరక్షణ కోసం పోరాడు తామని జనసేన నాయకులు తెలిపారు. అనంతరం మీడియా తో సోమిరెడ్డి మాట్లాడుతూ ఆరు లక్షల కోట్లు అవినీతి అని చెప్పి. చివరకు కొండను తొవ్వి ఎలుకను పట్టారు. జైల్లో చంద్రబాబును కలసి పవన్ కళ్యాణ్ రీల్ హీరోనే కాదు రియల్ హీరో అని నిరూపించుకున్నారు. సోషల్ మీడియా ద్వారా మా మధ్య చిచ్చు పెట్టాలనిచూస్తున్నారు. ప్రజాస్వామ్యంన్ని కాపాడేందుకు రేపు వామపక్షలు, బిజెపిని కలుస్తాంప్రజాస్వామ్యం కాపాడేందుకుకలసి పోరాడు తాం. నియంత పాలనకు బుద్ధి చెప్పేంత వరకు పోరాడుతాం ఆనం రామనా రాయణ రెడ్డి మాట్లాడుతూ సంప్రదాయ బద్ధంగా జనసేన నేతలను కలసి పోరాటం చేసేందుకు ముందుకు వెళ్తున్నాం. జిల్లా స్థాయిలోనే కాదు మండల గ్రామ స్థాయిలో మంచి సాంకేతాలు ఇచ్చేందుకే మా కలయిక. ఈ రాష్ట్రంలో అధికార అహంహారంతో క్రిమినల్ బేస్ ప్రభుత్వం నడుస్తుంది. అధికారాన్ని అడ్డు పెట్టుకొని కేసులు, వేధింపులు చేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకే జనసేన టిడిపి కలయిక. ఇవాళ కలసిన ఈ కలయిక రాజ్యాంగాన్ని నిలబెట్టేంత వరకు కలసి పని చేస్తాం అని అన్నారు అలాగే జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కలిసి పోరాడుతాం. చంద్రబాబు అరెస్ట్ అక్రమం అరెస్ట్ జరిగిన తీరును ఖండి స్తున్నాం. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుంది. జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను విస్మరించారు.. వై నాట్ 175 నుండి నో మోర్ జగన్మోహన్ రెడ్డి అంటున్నారు ప్రజలు. ప్రజలు జనసేన టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, రూరల్ టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జనసెన పార్టీ నగర అధ్యక్షులు సుజయ్ బాబు, కొట్టే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.